ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష - తెలుగు - ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు మరియు, తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇంచార్జి ఛైర్మన్‌గా శ్రీ పి.విజయబాబుగారి రాజీనామా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ.

యువజన అభ్యుదయం పర్యాటక మరియు సాంస్కృతిక (సి & ఓఎల్) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.సంఖ్య:11 **తేదీ:13.06.2024**

పరిగణన ప్రత్రములు:

1) జి.ఓ.ఎం.ఎస్.సంఖ్య.25, యువజన అభ్యుదయం పర్యాటక మరియు సాంస్కృతిక (హెచ్ & ఓఎల్) శాఖ, తేదీ.28.10.2022.
2) జి.ఓ.ఎం.ఎస్.సంఖ్య.12, యువజన అభ్యుదయం పర్యాటక మరియు సాంస్కృతిక (సి & ఓఎల్) శాఖ, తేదీ.28.06.2023.
3) శ్రీ పి.విజయబాబు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు మరియు తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇంచార్జి ఛైర్మన్‌వారి లేఖ తేదీ. 04.06.2024.

***

ఉత్తర్వు:

పై మొదటి పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5(1)వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ పి.విజయబాబు గారిని 2 సంవత్సరాల కాలపరిమితితో నియమించడం జరిగినది.

2. పై రెండవ పరిగణన పత్రం ప్రకారం ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ పి.విజయబాబు గారిని , తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇంచార్జి ఛైర్మన్‌గా నియమించడం జరిగినది.

3. పై మూడవ పరిగణన పత్రంనందు శ్రీ పి.విజయబాబు గారు తమ వ్యక్తిగత కారణాల వలన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మరియు తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇంచార్జి అధ్యక్షులుగా రాజీనామా సమర్పించి యున్నారు.

త్రిప్పిచూడుము

4. పై మూడవ పరిగణన పత్రంనందలి విషయమును పరిగణనలోనికి తీసుకొని, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా మరియు తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇంచార్జి అధ్యక్షులుగా శ్రీ పి.విజయబాబు గారి రాజీనామాను ఆమోదించడం జరిగినది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీచేయడమైనది)

రజత్ భార్గవ
ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

ప్రతులు:-

కమీషనరు, ముద్రణ, స్టేషనరీ మరియు సామాగ్రి కొనుగోలు శాఖ, విజయవాడ.
(ఈ ఉత్తర్వులు ఆంధ్రప్రదేశ్ గెజిట్ లో వెంటనే ప్రచురించు నిమిత్తం)
శ్రీ పి.విజయబాబు గారికి,
అన్ని సచివాలయ శాఖలకు / అందరు శాఖాధిపతులకు / అందరు జిల్లా కలెక్టరులకు
కమీషనరు, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ (పత్రిక ప్రచురణ గురించి)
సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ భాషా మరియు సాంస్కృతిక శాఖ, విజయవాడ.
పే అండ్ అకౌంట్స్ అధికారి, విజయవాడ / ఉప పే అండ్ అకౌంట్స్ అధికారి, సచివాలయ శాఖ,
కార్యదర్శి, అధికార భాషా సంఘం, సచివాలయం.
అకౌంటెంట్ జనరల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

నకలు :

ముఖ్యమంత్రి గారి అదనపు కార్యదర్శిగారికి.
అందరు మంత్రుల కార్యాలయాలకు.
ఆర్థిక ప్రణాళిక (ఆర్థిక ఖర్చులు) శాఖ, సచివాలయం.
భారత ప్రభుత్వ (అధికార భాష) శాఖలకు.
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, విజయవాడ.
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గారి అంతరంగిక కార్యదర్శిగారికి.
పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గారి అంతరంగిక కార్యదర్శిగారికి.
స్టాక్ ఫైలు.

//ఉత్తర్వులు మేరకు :: జారీ చేయడమైనది //

వి. వి. సురేష్
విభాగాధికారి